యువనేతకు శుభాకాంక్షల వెల్లువ

- ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు
- గ్రామగ్రామానా కేక్ కటింగ్‌లు
- స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు

కల్వకుర్తి, జూలై 24 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కేట్ కట్ చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఉప్పల మిత్ర మండలి, కేటీఆర్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు 25కిలోల బియ్యం, కిరాణ సరుకులను అందజేశారు. కార్యక్రమాల్లో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, కౌన్సిలర్ సూర్యప్రకాశ్ రావు, ఈశ్వరయ్య, జంగయ్య, లింగం, కిశోర్, కేటీఆర్ సేవా సమితి అధ్యక్షుడు సురేందర్, రవి, శ్రీనివాస్‌రావు,కిశోర్, శ్రీనివాసులు, రున్నొద్దీన్, రాము, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లోని చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి : పాలమూరు చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం, బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ భవన్‌లో రక్తదానం చేస్తున్న వెల్దండ బీఆర్ఎస్ యూత్ నాయకులు

అచ్చంపేట టౌన్ : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్

రక్తదానం చేసిన యువకులు

వెల్దండ, జూలై 24 : మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారాం రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, శేఖర్, ప్రభాకర్, గండికోటరాజు, రమేశ్, శంకర్, ప్రవీణ్, శ్రీను తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జన్మదిన సందర్భంగా వెల్దండ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి, సిద్ధగోనిరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అంజయ్య, గణేశ్, జోగు రవి, ముబీన్, అంజద్ రక్తదానం చేశారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూలై 24 : కేటీఆర్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తొలి సర్కారులో కేటీఆర్ మంత్రిగా ఐటీని ఎంతో డెవలప్ చేశారన్నారు. అంతేకాకుండా పార్టీ కార్యకర్తలకు వెన్నంటే ఉన్నారని చెప్పారు. అలాగే నియోజకవర్గంలోని గ్రామాల్లో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జూలై 24 : పట్టణంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద బుధవారం కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేశ్‌రావు, కుతుబుద్దీన్, నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, సురేశ్, చందు, ఖలీల్ ఖాన్, కరుణాకర్, రేణయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి బాలరాజు, జానీ, రాజు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, జూలై 24 : వంగూరులో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులతో కలిసి కేక్ కట్ చేశారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, జూలై 24 : మండలంలోని వివిధ గ్రామాల్లో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో నాయకులు భారీ కేక్‌ను కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పటాకులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, బ్రహ్మయ్య, ఎస్‌కే ఖాజా, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, అబ్దుల్లా, సుమన్‌గౌడ్, రాజు,నరసింహ్మ, రామ్మోహన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జూలై 24 : కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ రహదారి కూడలిలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పటాకులు కాల్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మహేశ్వర్ రెడ్డి, బాలస్వామి, తిరుపతయ్య, అశోక్, తిరుపతిరెడ్డి, పర్వతాలు, నర్సింహారెడ్డి, శివ, గోపి తదితరులు ఉన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, జూలై 24 : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి, నాయకులు గిరినాయక్, జంగయ్య, కృష్ణగౌడ్, శ్రీను, గోపాల్ గుప్త పాల్గొన్నారు.

వంగూరు : రోగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న సురేందర్

బిజినేపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌వీ, కేటీఆర్ సేవా సమితి నాయకులు

సీఎం సభకు పకడ్బందీ ఏర్పాట్లు

- 28న కొత్త గేట్ వద్ద జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ
- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు

కల్వకుర్తి/వెల్దండ జూలై 24 : ఈనెల 28న సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులు, పార్టీ నేతలకు సూచించారు. వెల్దండ మండలం కొత్త గేట్ వద్ద మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని మంత్రి ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్‌తో కలిసి పరిశీలించారు. అంతకముందు సీఎం సభ నిర్వహించేందుకు ఎమ్మెల్యే కశిరెడ్డి, కలెక్టర్ ఎస్పీ సభాస్థలాన్ని పరిశీలించారు. కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న బీఎస్ఎన్ఎల్ ఖాళీ స్థలంలో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభా స్థలాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి ఎస్పీ, కలెక్టర్, స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సీతారామారావు ఉన్నారు.

ప్రజా సమస్యలపై 'ప్రజాపాలన'

- కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 24 : ప్రజాపాలన ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ వెల్లడించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరానికి ఎదురుగా జీ-32 రూమ్‌లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చే ప్రజల కు సౌకర్యార్థంగా ఉండేలా ప్రజాపాలన కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే మున్సిపల్, పట్టణాలతోపాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిత్యం ఐడీవోసీకు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లోని వంటగ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల పనిదినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్‌లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్ పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

నేటి నుంచి ఇంటింటి ఫీవర్ సర్వే

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్, జూలై 24 : జిల్లాలో గురువారం నుంచి ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సుధాకర్‌లాల్ తెలిపారు. ఈమేరకు బుధవారం కార్యాలయంలో వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. సమావేశంలో ఉప వైద్యాధికారి వెంకటదాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ నాగర్‌కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట్ మండలం, ఎదిరేపల్లి గ్రామం వద్దగల, సర్వే నెం. 53/B/1లో ఎక. 3.00 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమిని శ్రీమతి సర్రాఫ్ సుజాత, భర్త: శ్రీ మధుసూదన్ నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఎవరేని వ్యక్తికి ఏదేని అభ్యంతరం/టైటిల్/క్లెయిమ్/ప్రయోజనం కలిగి ఉన్నచో వారు వ్రాతపూర్వక అభ్యంతరాలతో 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించండి. ఎలాంటి అభ్యంతరాలు అందనిచో నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు మరియు ఆ తరువాత ఎలాంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు.

సం/- **దేవకర్ P.** అడ్వకేట్
ప్లాట్ నెం. 180/P, రోడ్ నెం. 4,
త్రిమూర్తి కాలనీ, మహేంద్ర హిల్స్,
సికింద్రాబాద్-26,
సెల్: 9849025380.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చారకొండ, జూలై 24 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కురుస్తున్న ముసురు వర్షానికి శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఖాళీ చేయాలని, తాత్కాలికంగా ప్రభుత్వ భవనాల్లో స్థావరం కల్పించాలని చెప్పారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జీపీలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలను నాటాలన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రపరిచి శుద్ధ జలాన్ని అందించాలని సూచించారు. ఇంటి పన్ను వసూలు చేయాలని చెప్పారు.

మౌలిక వసతులు కల్పించాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జూలై 24 : కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన ఈ విషయమై ప్రస్తావించారు. ప్రభుత్వ పీహెచ్‌సీలలో సరైన సిబ్బంది, డాక్టర్లు లేరని, అచ్చంపేటలోని ఏరియా దవాఖానలో సిబ్బంది, డాక్టర్లు, వసతులు కల్పించాలని కోరారు. అచ్చంపేట ప్రాంతంలోని వైద్య సదుపాయాలపై సీఎం, మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బీపీఎల్ వారికి హెల్త్‌కార్డు ఇవ్వాలని కోరారు. మెడికల్ కాలేజీల్లో సరైన స్టాఫ్ లేదని తెలిపారు. అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనులు త్వరితగతిన చెపట్టి సాగునీరు అందించాలని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని కోరారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 24 : డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ రఘు, డిపో మేనేజర్ యాదయ్య అన్నారు. ఈనెల 30వరకు టీజీ ఆర్టీసీలో ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. డ్రైవర్లు, కండెక్టర్లు, మెకానిక్‌లు, సిబ్బంది విధుల్లో బాధ్యతతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

పదోన్నతిలో అన్యాయం

అచ్చంపేట, జూలై 24 : అచ్చంపేట మండలం బొమ్మన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆర్.చిన్నతిరుపతయ్యకు రోస్టర్ ప్రకారంగా స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాల్సి ఉంది. విద్యాశాఖ అధికారులు అవగాహన రాహిత్యంతో పదోన్నతి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని బాధిత ఉపాధ్యాయుడు ప్రకటనలో అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై డీఈవో, డీఎస్సీలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సమస్యలపై ఇంటింటి సర్వే

పెంట్లవెల్లి, జూలై 24 : మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో సీపీఎం బృందం బుధవారం పర్యటించి సమస్యలపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ మాట్లాడుతూ.. 2,3 వార్డుల్లో పారిశుధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుపై మురుగు నిల్వ ఉంటుందని, వాటర్‌ట్యాంకుల వద్ద శుభ్రత లేదన్నారు. వీధిదీపాలు లేక చీకట్లోనే మగ్గుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

వాల్‌పోస్టర్లు విడుదల

చారకొండ, జూలై 24 : హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఈనెల 26, 27, 28 తేదీలో ఫొటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం ఎస్సై రాజశేఖర్ విడుదల చేశారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

లింగాల, జూలై 24 : చెంచులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి శివశంకర్ సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపీకోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పలు పెంటలకు చెందిన చెంచులకు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం 7హెచ్‌పీ మోటర్, క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియామకంపై హర్షం

పెద్దకొత్తపల్లి, జూలై 24 : మండలంలోని జొన్నలబొగుడకు చెందిన రవినాయక్ ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడంపై బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- జెడ్పీసీఈవో గోపాల్‌నాయక్

దరఖాస్తులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో గోపాల్‌నాయక్

లింగాల, జూలై 24 : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఉద్యోగులు విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జెడ్పీసీఈవో గోపాల్‌నాయక్ హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, టీఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వర్షాలతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా కాల్వలను శుభ్రం చేయించడంతోపాటు చెత్త చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. వన మహోత్సవంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. అంతకుముందు మండలంలోని కోమటికుంట, సూరాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో హిమామ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

కాయకల్ప బృందంతో వైద్య సిబ్బంది

కల్వకుర్తి, జూలై 24 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ దవాఖానను బుధవారం కాయకల్ప ఎక్స్‌టర్నల్ అసిస్టెంట్ టీం యాదయ్య, శైలజ, విజయలక్ష్మి సందర్శించారు. వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ గదులతోపాటు అత్యవసర విభాగం, లేబోరేటరీ, ఓపీ, మార్చురీ మెకనైజ్ లాండ్రీ, డయాలసిస్, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. దవాఖాన సూపరింటెండెంట్ శివరాం కాయకల్ప బృందానికి వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ సంతోష్‌కుమార్, డాక్టర్లు స్వర్ణలత, యశోదబాయి, విష్ణు, అన్నపూర్ణ, పాండురంగ, షకీల్, స్వప్న, నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతి, హెడ్‌నర్సులు జాయ్‌మెర్సీ, సునీత, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం.. రైతులకు అన్యాయం

పెద్దకొత్తపల్లి, జూలై 24 : అధికారుల అలసత్వం కారణంగా రైతులకు అన్యాయం జరిగింది. మండల పరిధిలోని కొత్తపేట సింగిల్‌విండో కార్యాలయంలో 80మంది అర్హులైన రైతులకు మొదటి విడతలో రుణమాఫీ కాలేదు. 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో రుణాలు తీసుకున్నామని, ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో రూ.లక్ష రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అచ్చంపేట రూరల్, జూలై 24 : పట్టణంలోని హీరో బైక్ షోరూం ఎదురుగా ఉన్న మల్లమ్మకుంట మురుగు గుర్తు తెలియని మహిళ(40) మృతదేహం బుధవారం లభ్యమైంది. ఎస్సై రాములు సిబ్బందితో శవాన్ని బయటికి తీసి మార్చురీ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పసుపురంగు జాకెట్టు, నల్లని లంగ, ఆకుపచ్చ గాజులు ధరించిందని, వివరాలకు 8712657732 ఫోన్‌నెంబర్ సంప్రదించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

కల్వకుర్తి రూరల్, జూలై 24 : కల్వకుర్తి మండలం ఎల్లికల్‌తండాకు చెందిన గిరిజన మహిళను కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన డేరంగుల వెంకటేశ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందని బుధవారం కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఈనెల 19న తనను దూషించి, దాడిచేశారని ఎల్లికల్ తండాకు చెందిన గిరిజన మహిళ కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని, డీఎస్పీ వెంకటేశ్వర్లు దర్యాప్తు చేసినట్లు తెలిపారు. వెంకటేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కాగా, వెంకటేశ్ గతంలోనూ 2022లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముద్దాయిగా ఆరోపణలు ఎదుర్కొన్నాడని, అలాగే 2017లో పేలుడు పదార్థాల నిరోధక చట్టం నేరం కింద కల్వకుర్తి కోర్టు జరిమానా విధించిందని ఎస్సై తెలిపారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

లింగాల, జూలై 24 : పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహిళ పై లైంగికదాడికి యత్నం

బిజినేపల్లి, జూలై 24 : మండలంలోని వెల్గొండ చెందిన ఒంటరిగా ఉంటున్న వివాహిత మహిళపై అదే గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి వెల్గొండ గేటు సమీపంలో అఘాయిత్యానికి యత్నించినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆమె తప్పించుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

నాగర్‌కర్నూల్, జూలై 24 : మర్డర్ కేసులో ముగ్గురికి జిల్లా జడ్జి రాజేశ్‌బాబు జీవితఖైదుతోపాటు జరిమానా విధించినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు. తెలకపల్లి మండలం గడ్డంపల్లికి చెందిన పద్మమ్మ 2014లో హత్యకు గురైంది. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి నిందితులను అరెస్టు జైలుకు పంపారన్నారు. గాల్‌రెడ్డి, ఇంద్రమ్మ, హరితలను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ మేరకు జిల్లా జడ్జి ముగ్గురికి జీవిత ఖైదుతోపాటు జరిమానా విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితులకు జీవితఖైదు పడేలా చేసిన తెలకపల్లి ఎస్సైని, కోర్టు కానిస్టేబుల్ స్వామిని ఎస్పీ అభినందించారు.

వెంకటేశ్వరనగర్‌లో చోరీ

అచ్చంపేట రూరల్, జూలై 24 : స్థానిక వెంకటేశ్వర కాలనీకి చెందిన చంద్రమౌళి ఈ నెల 18న కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. ఈనెల 23న ఇంటికి రాగా, తులం బంగారం, నగదును చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కల్వకుర్తి/వెల్దండ/చారకొండ, జూలై 24 : కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్, బలరాంనగర్ కాలనీలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. రెండు రోజుల కిందట ఇందిరానగర్‌లో ఈశ్వరయ్య తన తల్లిని, బలరాం కాలనీలో సైదులుయాదవ్ తన తండ్రిని కోల్పోయారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. అలాగే వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుడుముల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి బుధవారం మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత గోళి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. చారకొండ మండలంలోని మాజీ ఉప సర్పంచ్ గందె శ్రీధర్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. సింగిల్‌విండో చైర్మన్ గురువయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కల్వకుర్తి, జూలై 24 : కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కల్వకుర్తి మండలం తర్నికల్ తండా నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని చెక్ చేయగా, 6లీటర్ల సారా తర